# ద్వితీయోపదేశ కాండము 13వ అధ్యాయము

## ఇతర దేవతలను అనుసరించి పూజించుట

1 ప్రవక్తయేగాని కలలు కనువాడేగాని నీ మధ్యలేచి నీ యెదుట సూచకక్రియనైనను మహత్కార్యమునైనను చేసి 2 నీవు ఎరుగని
యితర దేవతలను అనుసరించి పూజింతుము రమ్మని చెప్పిన యెడల 3 అతడు నీతో చెప్పిన సూచకక్రియగాని మహత్కార్యముగాని
సంభవించినను ఆ ప్రవక్తమాటలను కలలు కనువాని మాటలను వినకూడదు. ఏలయనగా మీరు మీ దేవుడైన యెహోవాను మీ పూర్ణ
హృదయముతోను మీ పూర్ణాత్మతోను ప్రేమించుచున్నారో లేదో తెలిసికొనుటకు మీ దేవుడైన యెహోవా మిమ్మును పరీక్షించుచున్నాడు.
4 మీరు మీ దేవుడైన యెహోవాకు లోబడి ఆయనకే భయపడి ఆయన ఆజ్ఞల ననుసరించి ఆయన మాట విని ఆయనను సేవించి
ఆయనను హత్తుకొని యుండవలెను. 5 నీవు నడవవలెనని నీ దేవుడైన యెహోవా నీకాజ్ఞాపించిన మార్గములో నుండి నిన్ను తొలిగించు
నట్లు ఐగుప్తుదేశములో నుండి మిమ్మును రప్పించి దాస్యగృహములో నుండి మిమ్మును విడిపించిన మీ దేవుడైన యెహోవా మీద తిరుగు
బాటు చేయుటకు మిమ్మును ప్రేరేపించెను గనుక ఆ ప్రవక్తకేమి ఆ కలలు కనువానికేమి మరణశిక్ష విధింపవలెను. అట్లు నీ మధ్యనుండి
ఆ చెడుతనమును పరిహరింపవలెను. 6 నీ తల్లి కుమారుడేగాని నీ సహోదరుడేగాని నీ కుమారుడేగాని నీ కుమార్తెయేగాని నీ కౌగిటి
భార్యయేగాని నీ ప్రాణస్నేహితుడేగాని 7 భూమియొక్క యీ కొన మొదలుకొని ఆ కొనవరకు నీకు సమీపముగా నుండినను నీకు
దూరముగానుండినను, నీ చుట్టునుండు జనముల దేవతలలో నీవును నీ పితరులును ఎరుగని యితర దేవతలను పూజింతము రమ్మని
రహస్యముగా నిన్ను ప్రేరేపించిన యెడల 8 వారి మాటకు సమ్మతింపకూడదు; వారి మాట వినకూడదు, వారిని కటాక్షింపకూడదు;
వారియందు జాలి పడకూడదు, వారిని మాటుపరచకూడదు; ఆవశ్యముగా వారిని చంపవలెను. 9 చంపుటకు నీ జనులందరికి ముందు
గాను నీ చెయ్యి మొదట వారిమీద పడవలెను. 10 రాళ్లతో వారిని చావగొట్టవలెను. ఏలయనగా ఐగుప్తుదేశములో నుండియు దాస్య
గృహములోనుండియు నిన్ను రప్పించిన నీ దేవుడైన యెహోవా యొద్దనుండి వారు నిన్ను తొలగింప యత్నించెదరు. 11 అప్పుడు ఇశ్రా
యేలీయులందరు విని భయపడుదురు గనుక నీ మధ్య అట్టి దుష్కార్యమేమియు ఇకను చేయకుందురు

**Deuteronomy 13**: ***Enticers to idolatry to be put to death. Relations who entice to idolatry not to be spared.*** 13:1 If there arise among you a prophet, or a dreamer of dreams, and giveth thee a sign or a wonder, 13:2
And the sign or the wonder come to pass, whereof he spake unto thee, saying, Let us go after other gods, which thou hast not
known, and let us serve them; 13:3 Thou shalt not hearken unto the words of that prophet, or that dreamer of dreams: for the
LORD your God proveth you, to know whether ye love the LORD your God with all your heart and with all your soul. 13:4 Ye
shall walk after the LORD your God, and fear him, and keep his commandments, and obey his voice, and ye shall serve him, and
cleave unto him. 13:5 And that prophet, or that dreamer of dreams, shall be put to death; because he hath spoken to turn *you* away
from the LORD your God, which brought you out of the land of Egypt, and redeemed you out of the house of bondage, to thrust
thee out of the way which the LORD thy God commanded thee to walk in. So shalt thou put the evil away from the midst of thee.
13:6 If thy brother, the son of thy mother, or thy son, or thy daughter, or the wife of thy bosom, or thy friend, which *is* as thine
own soul, entice thee secretly, saying, Let us go and serve other gods, which thou hast not known, thou, nor thy fathers; 13:7
*Namely,* of the gods of the people which *are* round about you, nigh unto thee, or far off from thee, from the *one* end of the earth
even unto the *other* end of the earth; 13:8 Thou shalt not consent unto him, nor hearken unto him; neither shall thine eye pity him,
neither shalt thou spare, neither shalt thou conceal him: 13:9 But thou shalt surely kill him; thine hand shall be first upon him to
put him to death, and afterwards the hand of all the people. 13:10 And thou shalt stone him with stones, that he die; because he
hath sought to thrust thee away from the LORD thy God, which brought thee out of the land of Egypt, from the house of
bondage. 13:11 And all Israel shall hear, and fear, and shall do no more any such wickedness as this is among you.

## ఇతర దేవతలను పూజించు వారిని సంహరించి నిర్మూలము చేయవలెను

12 నీవు నివసించుటకు నీ దేవుడైన యెహోవా నీకిచ్చుచున్న నీ పురములలో ఏదోయొకదానియందు 13 పనికిమాలిన కొందరు
మనుష్యులు నీ మధ్యలేచి, మీరు ఎరుగని యితర దేవతలను పూజింతము రండని తమ పురనివాసులను ప్రేరేపించిరని నీవు వినిన
యెడల, నీవు ఆ సంగతిని శోధించి పరీక్షించి బాగుగా విచారింపవలెను. 14 అది నిజమైన యెడల, అనగా అట్టి హేయమైనది నీ మధ్య
జరిగిన యెడల 15 ఆ పుర నివాసులను ఆవశ్యముగా కత్తివాత సంహరించి, దానిని దానిలోనున్న సమస్తమును దాని పశువులను
కత్తివాత నిర్మూలము చేయవలెను. 16 దాని కొల్లసొమ్మంతటిని విశాలవీధిలో చేర్చి, నీ దేవుడైన యెహోవా పేరట ఆ పురమును దాని
కొల్లసొమ్మంతటిని అగ్నితో బొత్తిగా కాల్చివేయవలెను. అది తిరిగి కట్టబడక యెల్లప్పుడును పాడుదిబ్బయై యుండును. 17 నేడు నేను
నీకాజ్ఞాపించు ఆయన ఆజ్ఞలన్నిటిని గైకొనుచు 18 నీ దేవుడైన యెహోవా దృష్టికి యదార్థమైన దాని చేయుచు, నీ దేవుడైన యెహోవా
మాట వినునప్పుడు యెహోవా తన కోపాగ్ని నుండి మళ్లుకొని నీయందు కనికరపడి నిన్ను కరుణించు నీ పితరులతో ప్రమాణముచేసిన

రీతిని నిన్ను విస్తరింపజేయునట్లు, నిర్మూలము చేయవలసిన దానిలో కొంచెమైనను నీ యొద్ద ఉంచుకొనకూడదు.

***Idolatrous cities not to be spared.*** 13:12 If thou shalt hear *say* in one of thy cities, which the LORD thy God hath
given thee to dwell there, saying, 13:13 *Certain* men, the children of Belial, are gone out from among you, and have withdrawn
the inhabitants of their city, saying, Let us go and serve other gods, which ye have not known; 13:14 Then shalt thou enquire, and
make search, and ask diligently; and, behold, *if it be* truth, *and* the thing certain, *that* such abomination is wrought among you;
13:15 Thou shalt surely smite the inhabitants of that city with the edge of the sword, destroying it utterly, and all that *is* therein,
and the cattle thereof, with the edge of the sword. 13:16 And thou shalt gather all the spoil of it into the midst of the street
thereof, and shalt burn with fire the city, and all the spoil thereof every whit, for the LORD thy God: and it shall be an heap for
ever; it shall not be built again. 13:17 And there shall cleave nought of the cursed thing to thine hand: that the LORD may turn
from the fierceness of his anger, and shew thee mercy, and have compassion upon thee, and multiply thee, as he hath sworn unto
thy fathers; 13:18 When thou shalt hearken to the voice of the LORD thy God, to keep all his commandments which I command
thee this day, to do *that which is* right in the eyes of the LORD thy God.